KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :80 | మంగళవారం , 18 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## మా నాన్న నా ఒక్కడికే కాదు..
## తెలంగాణ జాతి మొత్తానికి హీరో..

### కేటీఆర్ ఎమోషనల్ కామెంట్స్


2 లో

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు. 71వ పడిలోకి అడుగుపెడుతున్న గులాబీ బాస్‌కు రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గులాబీ శ్రేణులు కేసీఆర్ బర్త్‌డే వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తన తండ్రి కేసీఆర్ గురించి ఎమోషనల్ కామెంట్లు చేశారు.

## రేషన్ కార్డుల జారీపై
## కీలక అప్‌డేట్..

### త్వరలోనే ఆ జిల్లాలలో కార్డుల పంపిణీ


2 లో

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. ఏ పథకం వర్తించాలన్నా.. రేషన్ కార్డు తప్పనిసరి. అంతటి ప్రాధాన్యత గల రేషన్ కార్డుల జారీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సోమవారం సంబంధిత అధికారులతో సమావేశమైన సీఎం కీలక ఆదేశాలిచ్చారు. సీఎం ఇచ్చిన ఆదేశాలతో రేషన్ కార్డుల మంజూరుపై ఉన్న అపోహలకు ఫుల్ స్టాప్ పడిందని చెప్పవచ్చు.




## ఆ బిల్లుపై
## మోదీని ఒప్పించే దమ్ముందా.. సంజయ్?

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా? అని సంజయ్‌ను ప్రశ్నించారు.

గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్? దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది"అని అన్నారు.

### ఆ నగరానికి వెళ్లే ప్రయాణికులకు
### టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్..



2 లో

తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరుకు ప్రయాణించే ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ సూపర్ న్యూస్ చెప్పింది. తెలంగాణలో బెంగళూరు మార్గంలో ప్రయాణించే వారికి ప్రత్యేక డిస్కౌంట్ ప్రకటించింది. ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. హైదరాబాద్ నగరంతో పాటుగా తెలంగాణ నుంచి బెంగళూరుకు నడిచే అన్ని సర్వీసులకు ఈ డిస్కౌంట్ వర్తింపు ఉటుందని చెప్పింది.

# ఇసుక దందాపై
# సీఎం రేవంత్ సీరియస్

### • తాట తీయాలని అధికారులకు ఆదేశం


2 లో

తెలంగాణలో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. వాగు కనిపిస్తే చాలు తవ్వేస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడాలేకుండా యదేచ్ఛగా ఇసుక దందాకు తెగపడుతున్నారు. ఈ జిల్లా , ఆజిల్లా అన్న తేడా లేకుండా ఇసుకాసురులు ఇసుక రీచ్‌లను మింగేస్తున్నారు. దీంతో సర్కార్ ఖజానాకు గండికొడుతున్నారు.

## కేసీఆర్‌కు
### ముఖ్యమంత్రి రేవంత్ బర్త్ డే విషెస్..

నేడు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు. 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 పడిలోకి అడుగుపెడుతున్నారు. కేసీఆర్ జన్మదినం సదర్భంగా బర్త్ డే వేడుకలను అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నాయి. ఇక పలువురు ప్రముఖులు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేకంగా ట్వీట్ చేసారు. 'గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నా.' అని సీఎం రేవంత్ పేరుతో సీఎంవో అధికారులు ట్వీట్ చేశారు.


2 లో

## ముస్లిం ఉద్యోగులకు
## రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..


2లో

## రాహుల్ గాంధీపై
## బండి సంజయ్ వ్యాఖ్యలపై
## సీతక్క ఫైర్

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు.


2లో

## నేటిమాట

"విజయం ఎప్పుడూ సులభం కాదు, కానీ ప్రయత్నం ఆపకపోతే ఓటమి కూడా శాశ్వతం కాదు."



-నెల్సన్ మండేలా

## కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్ రావు


2 లో

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు.

## ఓఆర్ఆర్‌ను కేసీఆర్ అమ్ముకున్నారు

### మంత్రి కోమటిరెడ్డి



ఎన్నికల ముందు మాజీ సీఎం కేసీఆర్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)ను కమీషన్ కోసం అమ్ముకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. రూ.30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) పనులను ప్రారంభించడంలో గత కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఆదివారం నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. "హైదరాబాద్ చుట్టూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్న ఆర్ఆర్ఆర్‌తో రాష్ట్ర ప్రగతి మరో మెట్టు ఎక్కుతుంది. ఎస్సెల్బీసీ టన్నెల్ తవ్వే యంత్రాలను అమెరికా నుంచి తెప్పిస్తాం" అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# మా నాన్న నా ఒక్కడికే కాదు.. తెలంగాణ జాతి మొత్తానికి హీరో..

## కేటీఆర్ ఎమోషనల్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

సాధారణంగా.. ప్రతి బిడ్డకు తమ తల్లి దండ్రులంటే హీరో అనే గొప్ప భావన ఉంటుందన్న కేటీఆర్.. కేసీఆర్ కడుపున బిడ్డగా పుట్టటం తన పూర్వజన్మసుకృతంగా, అదృష్టమని చెప్పుకొచ్చారు. ఎందుకంటే.. తన నాన్న కేవలం తనకు మాత్రమే హీరో కాదని.. తన తండ్రి తెలంగాణ జాతి మొత్తానికి, నాలుగు కోట్ల ప్రజలకు హీరో అని తెలిపారు. తెలంగాణకు విముక్తి కల్పించిన మహానుభావుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఒక కారణజన్ముడి కడుపున పుట్టటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా.. ఉద్యమం ప్రారంభించినప్పటి రోజులను కేటీఆర్ గుర్తుచేసుకున్నారు.

ఉద్యమం కోసం కేసీఆర్ నడుం బిగించిననాడు.. ఎన్నో ప్రతికూల పరిస్థితులు, మరెన్నో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని కేటీఆర్ గుర్తుచేశారు. మీడియా పవర్ లేదు.. మనీ పవర్ లేదు.. మజిల్ పవర్ లేదు.. కుల బలం లేదని.. ఉన్నదల్లా ఒక్కడే గుండె బలం, జనబలమని.. దానితోనే 25 ఏళ్ల కిందట పార్టీ పెట్టారని చెప్పుకొచ్చారు. అప్పుడు కూడా ఎన్ని ఇబ్బందులు, ఎన్ని ప్రతికూల ఫలితాలు, మరెన్నో అవమానాలు ఎదురయ్యాయని తెలిపారు. అవన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని.. తెలంగాణ అనే కలను ప్రజల తరపున స్వప్నించి.. 25 ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాన్ని శాసించి.. చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన కారణ జన్ముడు కేసీఆర్ అంటూ కేటీఆర్ కొనియాడారు.

ఆయన జన్మదినం సందర్భంగా.. ప్రజలంతా కేసీఆర్‌కు దీవెనలు, ఆశీర్వాదాలు ఇవ్వటమే కాకుండా.. ఒక్కటే లక్ష్యం పెట్టుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం.. రాష్ట్రంలో ఏ ఒక్కరినీ కదిపినా.. కేసీఆరే మళ్లీ రావాలి, కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని చెప్తున్నారు. వాళ్లందరి కోరిక మేరకు.. వచ్చే మూడున్నరేళ్లు కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా 60 లక్షల గులాబీ దండు పని చేయాలని ప్రతిజ్ఞ తీసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా.. ట్విట్టర్‌లోనూ ఎమోషనల్ పోస్టు పెట్టారు కేటీఆర్. "ప్రతీ బిడ్డకు తమ తండ్రి హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ మొత్తానికి హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరి.. ఎన్ని విమర్శలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని.. అది ఎలా నెరవేరుతుందో సమాజానికి చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యం. మీ వారసత్వానికి అర్హులుగా ఉండటానికి ప్రతీక్షణం కృషి చేస్తా.." అంటూ కేటీఆర్ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

# ఆ నగరానికి వెళ్లే ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసి గుడ్‌న్యూస్..

తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరుకు ప్రయాణించే ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ సూపర్ న్యూస్ చెప్పింది. తెలంగాణలో బెంగళూరు మార్గంలో ప్రయాణించే వారికి ప్రత్యేక డిస్కౌంట్ ప్రకటించింది. ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. హైదరాబాద్ నగరంతో పాటుగా తెలంగాణ నుంచి బెంగళూరుకు నడిచే అన్ని సర్వీసులకు ఈ డిస్కౌంట్ వర్తింపు ఉటుందని చెప్పింది.

ఏసీ స్లీపర్ (బెర్త్), ఏసీ స్లీపర్ స్టార్(సీటర్), రాజధాని, నాన్ ఏసీ స్లీపర్ (బెర్త్), నాన్ ఏసీ సీటర్, సూపర్ లగ్జరీ బస్సుల్లో రానుపోనూ ఈ స్పెషల్ డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. ఈ డిస్కౌంట్‌తో ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకు ఆదా అవుతుందని టీజీఎస్ఆర్టీసీ ట్వీట్ చేసింది. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయాలని కోరింది. మరిన్ని వివరాలు, టికెట్ల రిజర్వేషన్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్ www.tgsrtcbus.inను సంప్రదించాలని ట్వీట్‌లో వెల్లడించింది.

ఎన్నికల కోడ్ ముగిశాక ఆర్టీసీలో సమ్మె!

ఇక తమ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమ్మెకు దిగాలని టీజీఎస్ఆర్టీసి కార్మిక సంఘాలు నిర్ణయించాయి. గత నెలలో ఆర్టీసీ ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు కూడా ఇచ్చారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. దీని కారణంగా కార్మికు సంఘాలు యాజమాన్యంతో జరపాల్సిన చర్చలు వాయిదా పడ్డాయి. ఎన్నికల కోడ్ ముగిసే వరకు గడువు ఇచ్చిన కార్మికులు.. త్వరలో మరో నోటీసు ఇవ్వాలని భావిస్తున్నారు. తొలుత ఓ ఐదు రోజులు సమ్మె చేసి, తర్వాత నిరవధిక సమ్మెకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అయితే సమ్మెపై సంఘాల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు సమాచారం. సమ్మెపై త్వరలోనే పూర్తి స్థాయిలో క్లారిటీ రానుంది.

ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే ప్రయాణికులకు కష్టాలు తప్పవు. ప్రస్తుతం మహాలక్ష్మీ ఫ్రీ బస్ పథకం కింద ప్రతి రోజూ దాదాపు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. మహిళలకు ఫ్రీ బస్ కావటంతో డబ్బులు లేకుండా జర్నీ చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే ప్రైవేటు వాహనాల్లో డబ్బులు చెల్లించి జర్నీ చేయాల్సి ఉంటుంది.

## రాష్ట్రంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో'.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..మేధావులారా.. బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి' అంటూ బీజేపీ కేంద్రమంత్రి బండిసంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బీజేపీ మండలాధ్యక్షులతో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

సీఎం రేవంత్‌రెడ్డి తీరును చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో తెలియని పరిస్థితి. కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ మంత్రుల్లో, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది.

కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భృతి.2 లక్షల ఉద్యోగాల బాకీ.. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు బాకీ. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ. ప్రతి టీచర్లు సహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నాలుగు డీఏలు బాకీ. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ. ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయింబర్స్ మెంట్ బాకీ.ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ. మేధావులారా..బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి.

మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీదే. బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది. కాంగ్రెస్‌తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది.

బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?' అని బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు.

# రేషన్ కార్డుల జారీపై కీలక అప్ డేట్.. త్వరలోనే ఆ జిల్లాలలో కార్డుల పంపిణీ

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. ఏ పథకం వర్తించాలన్నా.. రేషన్ కార్డు తప్పనిసరి. అంతటి ప్రాధాన్యత గల రేషన్ కార్డుల జారీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సోమవారం సంబంధిత అధికారులతో సమావేశమైన సీఎం కీలక ఆదేశాలిచ్చారు. సీఎం ఇచ్చిన ఆదేశాలతో రేషన్ కార్డుల మంజూరుపై ఉన్న అపోహలకు ఫుల్ స్టాప్ పడిందని చెప్పవచ్చు.

ఏదైనా పథకం వర్తించాలన్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లబ్ది పొందలన్నా రేషన్ కార్డు ప్రామాణికం. అంతేకాదు ప్రతినెలా ప్రభుత్వం అందజేసే రేషన్ అందుకోవాలన్నా రేషన్ కార్డు ఉండాల్సిందే. సామాన్య కుటుంబాలకు రేషమ కార్డు ఒక భరోసా అనే చెప్పవచ్చు. ఇంతటి ప్రాధాన్యత గల రేషన్ కార్డు లేకుండా ఎన్నో కుటుంబాలు ప్రభుత్వ ప్రకటన కోసం మొన్నటి వరకు ఎదురుచూశాయి. ఎట్టకేలకు సీఎం రేవంత్ సర్కార్ నూతన రేషన్ కార్డుల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే అధికారులు అర్హుల జాబితాను కూడా సిద్ధం చేశారు

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు. కాగా ఇటీవల రెవిన్యూ అధికారుల చుట్టూ దరఖాస్తుదారులు ప్రదక్షిణలు చేస్తుండగా, వాటిని అరికట్టేందుకు మీసేవా కేంద్రాల ద్వారా సైతం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. అంతేకాదు పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు సైతం ప్రభుత్వం అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేదనే ఒక్క కారణంతో పథకాల లబ్దికి దూరమవుతూ వచ్చారు. ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి పచ్చజెండా ఊపడంతో అర్హులందరూ కోటి ఆశలతో దరఖాస్తులు సమర్పించారు. ఇంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా, కార్డుల జారీపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఇలాంటి సమయంలోనే రేషన్ కార్డుల జారీపై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి.. సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, అర్హులకు తప్పక కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అలాగే కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని కూడా సీఎం ఆదేశించారు. అలాగే కొత్త కార్డుల జారీకి సంబంధించి పలు డిజైన్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.

సీఎం ఇచ్చిన ప్రకటనతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో త్వరలో నూతన రేషన్ కార్డుల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. కోడ్ ముగిసిన అనంతరం నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో పంపిణీ చేస్తారు. మొత్తం మీద తెలంగాణ ప్రజలకు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నూతన రేషన్ కార్డుల జారీపై ఉన్న అనుమానాలకు సీఎం ప్రకటన చెక్ పెట్టినట్లుగా చెప్పవచ్చు. కొత్త కార్డుల డిజైన్ పూర్తి కాగానే, అధికారులు అర్హులకు కార్డులను అందించనున్నారు.

## ఇసుక దందాపై సీఎం రేవంత్ సీరియస్- తాట తీయాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. వాగు కనిపిస్తే చాలు తవ్వేస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడాలేకుండా యదేచ్చగా ఇసుక దందాకు తెగపడుతున్నారు. ఈ జిల్లా , ఆజిల్లా అన్న తేడా లేకుండా ఇసుకాసురులు ఇసుక రీచ్‌లను మింగేస్తున్నారు. దీంతో సర్కార్ ఖజానాకు గండికొడుతున్నారు.

తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్,వరంగల్, ఖమ్మం, నల్గొండ, పాలమూర్ జిల్లాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటిలో ఇసుక తవ్వాలంటే టిజీఎండీసీ అనుమతులు అవసరం. ఇసుక కొనుగోళ్ల ప్రక్రియ అంతా టిజీఎండీసీ అద్వర్యంలో అది కూడా ఆన్ లైన్ లో జరగాలి. అయితే టిజిఎండీసీ వెబ్ సైట్‌లో ఓపెన్ కాకుండానే చాలా చోట్ల ఇసుక తరలిపోతుంది. ఉమ్మడి కరీంనగర్ లోని తాడిచర్ల బ్లాక్ 1, తాడిచెర్ల బ్లాక్ 2, ఖమ్మపల్లి, ఉటూరు. సూర్యపేట్ జిల్లా వంగమర్తి, ములుగు ఇలా ప్రతి ఇసుక రీచ్‌ల నుంచిప్రతి రోజు వందల కొద్ది లారీలుఇసుకను తరలిస్తున్నారు. దొంగ బిల్లు, ఓవర్ లోడ్‌లతో దోచేస్తున్నారు. ఇలా కోట్ల రూపాయల విలువపై ఇసుకను సాండ్ కేటుగాళ్ళు దోచుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు రావల్సిని ఆదాయానికి గండి కొడుతుండటంతో రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకుంది.

దొంగ చాటుగా రవాణా

ఇసుక ద్వారా సర్కార్ కు ఏడాదికి 6వేల కోట్లకు పైగా ఆదాయం రావాల్సి ఉంది. అంతేకాదు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇసుక అవరం ఎంతో ఉంది. ఇలా విలువైన కొందరు దందాగా చేసుకోవడంపై సర్కార్ సీరియస్ తీసుకుంది. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమా ఇసుక రవాణపైఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. గత మైనింగ్ సమీక్షలతో ఇందిరమ్మ ఇండ్లుకు ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు కూడా జారి చేశారు. అయినా ఇసుక దందా కొనసాగు తుండటంతో ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను స్పష్టమైన ఆదేశాలు జారి చేశారు. ఇసుక రీచ్ లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని ఆదేశించిన సీఎం ఇసుక అక్రమ దందాకు పాల్పడుతన్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్కార్ ఖజానాకు గండికొడుతున్న వారికి సహకరించవద్దని ప్రజా ప్రతినిధులకు సైతం గతంలోనే సీఎం సూచించన సంగతి తెలిసిందే.

మొత్తానికి రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణను అరికట్టకపోతే ఇటు ఖజానాకు నష్టం కాకకుండా ప్రభుత్వ ప్రాజెక్టుకు సైతం ఇసుక కొరత నెలకొనే ప్రమాదం ఉంది. దీంతో అలర్ట్ యిన రేవంత్ సర్కార్ ఇసుక దొంగల తాటా తీస్తామంటుంది. అయితే ప్రతి చోట ఇసుక దోపిడి వెనుక ఉన్న అధికారులు, రాజకియ నాయకుల దందాలకు ఎలా బ్రేక్ వేస్తున్నందో చూడాలి.

# కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ బర్త్ డే విషెస్..

నేడు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు. 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 పడిలోకి అడుగుపెడుతున్నారు. కేసీఆర్ జన్మదినం సదర్భంగా బర్త్ డే వేడుకలను అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నాయి. ఇక పలువురు ప్రముఖులు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేకంగా ట్వీట్ చేసారు. 'గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నా.' అని సీఎం రేవంత్ పేరుతో సీఎంవో అధికారులు ట్వీట్ చేశారు.

దేశ విదేశాల్లోనూ కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్, అడిలైడ్, బ్రిస్బేన్ నగరాల్లో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో లండన్‌లో జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ యూఎస్ఏ ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో పలువురు అభిమానులు అమెరికాలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

# కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగం: హరీశ్ రావు

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలిలో విపక్ష నేత మధుసూధనా చారితో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అంటూ ఆమరణ దీక్షకు దిగారని గుర్తుచేశారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చిన కేంద్రం తెలంగాణ ప్రకటించిందని వెల్లడించారు. తెచ్చుకున్న తెలంగాణను అద్భుతంగా తయారు చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. మా కేసీఆరే మళ్లా రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్, తెలంగాణ ప్రజల నడుమ ఉన్నది పేగుబంధమని చెప్పారు. రేవంత్ రెడ్డి తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ పుట్టినరోజును రాష్ట్రమంతా పండుగలా జరుపుకుంటున్నారు.

# రాహుల్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలపై సీతక్క ఫైర్

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు.

కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు.

బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు.

అదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోందన్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ముస్లిం ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..



ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. రంజాన్ మాసం సందర్భంగా.. ముస్లిం ఉద్యోగులకు ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. వారి మతపరమైన ఆచారాలను పాటించేందుకు వీలుగా.. రోజువారీ విధుల సమయాన్ని ఒక గంట తగ్గించి.. ముందుగా ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. ప్రభుత్వం కల్పిస్తోన్న ఈ తాజా వెసులుబాటు.. మార్చి 2 నుంచి మార్చి 31 వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ వర్కర్లు సహా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న అందరు ముస్లిం సిబ్బందికి వర్తించనుంది.

అయితే.. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో.. ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిపోయి.. రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనే అవకాశం దొరకుతుంది. అయితే.. ముస్లిం ఉద్యోగుల మతపరమైన ఆచారాలను గౌరవిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది.. ఈ విధంగా పని సమయాల్లో సడలింపు ఇస్తుండగా.. ఆ సంప్రదాయాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కూడా కొనసాగిస్తోంది.

మరోవైపు.. ముస్లింల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రంజాన్ వేడుకల నిర్వహణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని.. గత ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పేరుతో కానుకలు కూడా అందించేది. అయితే.. ఇప్పుడు కూడా.. ముస్లిం కుటుంబాలకు వారి అవసరాలకు అనుగుణంగా.. ప్రత్యేక రేషన్ సరఫరా, మసీదుల వద్ద వసతులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రంజాన్ మాసంలో మతపరమైన కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించినట్టు సమాచారం.

సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ విధుల నుంచి ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ.. సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. గత ప్రభుత్వం అందించినట్టుగా రంజాన్ తోఫాలాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా ప్రత్యేక కానుకలు ఏమైనా అందిస్తుందా లేదా.. అన్నది ఇంకా తెలియాల్సి ఉంది.

# మోసాల మొక్కజొన్న పై రైతుల పోరాటం ...

**తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన మొక్కజొన్న రైతులు..**

**నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం ఇవ్వాలి ..**

**అన్నదాతలకు అండగా నిలవాలని రాజకీయ పార్టీలకు పిలుపు..**

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహామూర్తి ..**



క్రాంతి దినపత్రిక // నూగురు వెంకటాపురం ( ఫిబ్రవరి 17 ) : హైటెక్ మొక్క జొన్న సీడ్ వేసి వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు దారుణంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైటెక్ మొక్కజొన్న సీడ్ వేసి పంట నష్టపోయిన రైతులు నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో వెంకటాపురం తహసీల్దార్ లక్ష్మి రాజయ్య ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకొని అంతర్జాతీయ మొక్కజొన్న విత్తన కంపెనీలు గత కొన్ని ఏళ్లుగా మోసాలకు పాల్పడుతున్నారని తహసీల్దార్ కి తెలిపారు. తాయిలాండ్, జపాన్, అమెరికా వంటి దేశాల లో తయారు చేసిన విత్తనాలను పరీక్షించడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకొని అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆశలు చూపెట్టి నష్టపోయేలా చేస్తున్నట్లు తెలియజేసారు. పరీక్షలో సక్సెస్ అయిన సీడ్స్ ని ఇక్కడ ఇవ్వకుండా తమ దేశాల్లో వ్యవసాయానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒప్పంద వ్యవసాయం అంటే కంపెనికి, రైతుకు మధ్య జరగాలి. కానీ దళారీకి కంపెనికి మధ్య ఒప్పందం జరగడం ఏమిటని ప్రశ్నించారు. టన్ను ఇంతని కంపెనీ నిర్ణయించిన ధరకు బదులుగా తక్కువ ధరను నిర్ణయించి రైతుకు నష్టం చేయడం పైన ఆయన మండిపడ్డారు. అసలు కంపెనీలు ఎంత ధర నిర్ణయిస్తోంది అనేది రైతుకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోతే కంపెనీ ఎంత చెల్లించ నుంది అనేది, కంపెనీలు రైతుకు ఎటువంటి సదుపాయాలు కల్పిస్తున్నాయో కూడా రైతు కు తెలవాలని డిమాండ్ చేసారు. ఆరుగాలం కష్టపడి పని చేస్తే చివరికి నష్టాన్ని చవి చూడాల్సిన దుస్థితి వచ్చిందని మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆవేదన చెందినారు. సంబంధిత డీలర్ కి కాల్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నదాతలు తమ గోడు వెళ్ళబుచ్చారు. హైటెక్ మొక్క జొన్న ఆర్గనైజర్ జాడ లేదని, తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్ ని కోరినారు. గత ఐదు ఏళ్ల నుండి సింజెంట, మోన్సెంట, పోయినీర్ వంటి బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను దగా చేస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీల డీలర్ల యొక్క బ్యాంక్ ఖాతాలు, తమ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలు తక్షణమే సీజ్ చేయాలని తహసీల్దార్ కి కోరినారు. రైతుల ఖాతాలో పడాల్సిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో జమ చేసుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని తెలిపారు. డీలర్ల బ్యాంక్ ఖాతాలు ఆడిట్ చేయాలని సూచించారు. ఈ అవినీతి బాగోతం లో వ్యవసాయ అధికారుల హస్తం ఉందన్నారు. నకిలీ విత్తనాలను, మందులను అరికట్టే బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఉందన్నారు. కంపెనీలు ఇచ్చే ఆఫర్లకు కక్కుర్తి పడి రైతులకు అన్యాయం చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరానికి యాభై వేల రూపాయలు కౌలు, ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని ఫిర్యాదు లో కోరినారు. కంపెనీ డీలర్ ని, కంపెనీ వారిని పిలిచి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమం లో బర్లగూడెం, మొరుమూరు, మరికాల, రాచపల్లి, పాత్రపురం పంచాయతీ ల మొక్కజొన్న రైతు బాధిత రైతులు పాల్గొన్నారు..

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన ఎగమాటి రాంరెడ్డి, పైళ్ల సోమిరెడ్డి



మోత్కూర్17 ఫిబ్రవరి( క్రాంతి న్యూస్ ) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన కురుమేటి శ్రీను కుమారుడు కురుమేటి శ్రీను తన పారామెడికల్ కోర్సు చదవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి గారు మరియు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి గారు ముందుకు వచ్చారు.ఈరోజు మండల కాంగ్రెస్ నాయకుడు బండ విజయ్ రెడ్డి గారి ద్వారా ఎగమాటి రాంరెడ్డి గారు కురిమేటి నవీన్ ఇంటికి వెళ్లి నవీన్ కుటుంబాన్ని పరామర్శించి, స్వయంగా రూ..35,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విద్యతోనే భవిష్యత్తు మెరుగవుతుంది. ప్రతి విద్యార్థికి చదువు అందేలా మనమంతా కలిసి కృషి చేయాలి" అని అన్నారు. నిరుపేద విద్యార్థులకు సహాయంగా నిలిచేందుకు తమ వంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు....!!ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ఏ ఎంసీ డైరెక్టర్ ఎండి . సమీర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం,ఆరోగ్యం

### షటిల్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ, ఎంఈఓ

మోత్కూరు 17 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)క్రీడలతో మానసిక ఉల్లాసం,ఆరోగ్యం, లభిస్తుందని మోత్కూర్ ఎస్సై డి.నాగరాజు, ఎంఈఓ తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. పురస్కరించుకొని మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్స్ క్రీడా పోటీలను ఎస్సై నాగరాజు, ఎంఈఓ గోపాల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ క్రీడలు అన్ని వయస్సుల స్థాయి వారికి ఎంతో అవసరమని, మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి, ఆనందానికి దోహదపడుతాయని అన్నారు. క్రీడలనిర్వహణతో క్రీడాకారుల ప్రతిభ, స్ఫూర్తిని వెలికి తీయవచ్చు అన్నారు. వివిధ శాఖలలోని ఉద్యోగులు, వివిధ రంగాలలోనివ్యాపారులు, యువత, సామాజిక వేత్తలు నిత్యం తెల్లవారుజామున ఆట స్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినందనీయమన్నారు. క్లబ్ . ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెలిమినేటి. జహంగీర్, మద్ది సోమేశ్వర్, రామచంద్రు, బయ్యని నరసింహ, కే. వెంకటేశ్వర్లు, లింగస్వామి, మర్రి అనిల్ కుమార్, పోచం సోమయ్య, అన్నపు యాకు, ఘనగాని నరసింహ, సొల్లేటి సోమేశ్ , కాపర్తి సైమన్, జాషువా ఆదిత్య, పురుగుల శ్రీను,మోత్కూర్ రమేష్, పల్లపు సాయి, అశోక్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు కే సి ఆర్ జన్మదినం వేళ వినూత్న సేవకు వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

రామగుండం,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):కేసీఆర్ జన్మదినం వేళ వినూత్న సేవ... వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు...రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా వినూత్నంగా సేవ కార్యక్రమాలు చేపట్టి వండర్ బుక్ వరల్డ్ రికార్డు సోంతం చేసుకున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేసీఆర్ 71 వ జన్మదినం సందర్భంగా మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో 71 మందితో రక్తదాన శిబిరం చేపట్టారు. అధే విధంగా 71 మెక్కలు పంపిణీ చేసీ 71 మందికి సింగరేణి రిటైడ్ కార్మికులను సత్కారించగా వండర్ బుక్ రికార్డు చోటు సాధించినట్లు ప్రకటించారు. ఈ రికార్డు ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్ నుండి అందుకున్నారు.



# గీతంలో డిజిటల్ హ్యూమానిటీస్ పై... అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం

**-పాల్గొంటున్న గీతం మూడు ప్రాంగణాల అధ్యాపకులు**

**-ఆకట్టుకుంటున్న నిపుణుల ప్రసంగాలు**



పటాన్ చెరు,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో 'డిజిటల్ హ్యూమానిటీస్'పై నాలుగు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పాల్గొనేవారిని డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క శక్తివంతమైన రంగానికి పరిచయం చేయడం, విద్యావేత్తలు, పరిశోధకుల మధ్య బలమైన బోధనా పద్ధతి, సంభాషణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.కీలకమైన డిజిటల్ హ్యూమానిటీస్ లో సమకాలీన ధోరణులను అన్వేషించడానికి, వారి బోధన, పరిశోధన పద్ధతులను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలు, పద్ధతులతో వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విభాగంలో పలు అంతర్దృష్టులు, నైపుణ్యాన్ని పంచుకునేలా విభిన్న వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, గీతం అధ్యాపకులకు మార్గదర్శనం చేస్తున్నారు.ప్రారంభ కార్యక్రమంలో పూణేలోని ఫ్లేమ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ మాయా కీలక ప్రసంగం చేశారు.'భారతదేశంలో కొత్త చరిత్రను గుర్తించడం: డిజిటల్ ఆర్కైవ్స్, పబ్లిక్ హిస్టరీ'పై లోతైన అవగాహనను కల్పించడమే గాక, భారతదేశంలో డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిశాంత్ షాను ఉటంకిస్తూ, 'దేశంలో డిజిటల్ ఆధునికత విస్తృతంగా వైవిధ్య భరితంగా,అసమానంగా వస్తున్న నేపథ్యంలో జీవన పరిస్థితులు, శ్రమ, భాష ఎలా వేగంగా మారుతున్నాయో ప్రశ్నించడానికి, వాటి మ్యాప్ చేయడానికి డిజిటల్ హ్యూమానిటీస్ ను ఒక అవకాశంగా చూడాలి' అని ఆమె పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలను చర్చించడంలో,దాని చుట్టూ ఉన్న చర్చను తిరిగి మానవీకరించడంలో డిజిటల్ హ్యూమానిటీస్ ద్వంద్వ పనితీరును ప్రొఫెసర్ మాయ వివరించారు.మానవీయ శాస్త్రాలు, డిజిటల్, డేటా యొక్క భావనలు, ఈ రంగంలో డిజిటల్ ఆర్కైవ్ ల కీలక పాత్రను చర్చించారు.డిజిటల్ సాధనాల లభ్యతను నొక్కి చెబుతూ, అవి డిజిటల్ ఆర్కైవ్ ల సృష్టిని ఎలా సులభతరం చేస్తాయో, పరిశోధకులు,విద్యావేత్తలను ఎలా శక్తివంతం చేస్తామో డాక్టర్ మాయ వివరించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.సదస్యులను స్వాగతించి,అతిథికి మొక్కను బహూకరించారు.గీతం మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన అధ్యాపకులంతా ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యక్రమ భావన, లక్ష్యాలను వివరించారు.మరో మూడు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆర్ట్ ఆర్కైవ్ నుంచి డాక్టర్ నూపూర్ దేశాయ్ డిజిటల్,ఆర్కైవింగ్'పై, గీతం అధ్యాపకులు డాక్టర్ సయంతన్,డాక్టర్ జోంధలే రాహుల్ హిరామాన్ లు 'క్రిటికల్ డిజిటల్ హ్యూమానిటీస్'పై, ఐఐటీ ఇండోర్ ప్రొఫెసర్ నిర్మలా మీనన్ 'బోధన, పద్ధతి' గురించి చర్చించనున్నారు.

# దేవాలయాలకు సంపూర్ణ సహకారం

**● బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి ●**

**విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి**

రామచంద్రాపురం,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ వార్డులో శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి అమ్మవార్ల శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి .అనంతరం ప్రతిష్ట కార్యక్రమానికి తన వంతు సహాయం చేశారు.అలాగే వెలిమల గ్రామం లో శ్రీ బీరప్ప స్వామి కామరాతి అమ్మవార్ల మరియు శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. దైవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆదర్శ్ రెడ్డి అన్నారు.వారి తో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# మోత్కూరులో మాజి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

( క్రాంతి న్యూస్)

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర నాయకులు వేమూరి ధర్మేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు, కార్యకర్తల కలసి కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంబేద్కర్ చౌరస్తానుండి రామలింగేశ్వర స్వామి గుడివద్దకు బైక్ ర్యాలీ గా బయలుదేరి, కేసీఆర్ 100 ఏళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వమే తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శీను, మాజీ మార్కెట్ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, మేఘ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మోత్కూర్ మండల కార్యదర్శి గిరగాని శీను, మాజీ రైతుబంధు అధ్యక్షులు కొండ సోమలు, మోత్కూర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, అడ్డగూడూర్ మండల కార్యదర్శి సత్యం గౌడ్, మోత్కూర్ మండల బిసి అధ్యక్షులు పామునుగుల్ల విష్ణు, మర్రి అనిల్ కుమార్, మాజీ సర్పంచులు భయాన్ని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, దండబోయిన మల్లేష్, కడమంచి వస్తాద్, అండం రాజిరెడ్డి, మండల మహిళా నాయకులు శైలజ, బుష్పాక లక్ష్మి, మెట్టు జానమ్మ, ఇంద్రజ్యోతి, దాసరి తిరుమలేష్, ఘనగాని రాజేష్, సామ పద్మా రెడ్డి, పురుగుల మల్లయ్య, విద్యాసాగర్, కూరెళ్ల పరమేష్, పొన్నె బోయిన మచ్చగిరి, మోత్కూర్ అడ్డగూడూర్ మండలాల ముఖ్యనాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు.



# ఆలయాలు సంస్కృతికి నిదర్శనం-తాసిల్దార్ నాగరాజు.ఎస్ఐ సురేష్



**నర్సింహులపేట, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** సనాతన హైందవ ధర్మానికి, సంస్కృతికి ఆలయాలు నిదర్శనమని నర్సింహులపేట తహశీల్దార్ నాగరాజు, ఎస్సై సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కరపత్రాలను సోమవారం శివాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయాలను సంరక్షించుకోవాలని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మ, బొల్లం రమేష్ బాబు, కొండబత్తిని జగదీశ్వర్, కొండబత్తిని రమేష్, అలువాల నవీన్, వేముల నరసింహా రెడ్డి, బోల్లోజు శ్రీనివాసచారి కే సిహెచ్ శ్రీనివాస్, మధు. నరసింహారెడ్డి. బండ బిక్షం రెడ్డి, సంకపల్లి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్






**మరిపెడ, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి. అక్రమ ఇసుక రవాణాకు నో ఛాన్స్, ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్, పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5s విధానాన్ని పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు..సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐసతీష్ మరియు ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయం



**సంగెం, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భోగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని, త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది, సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజుగా పేరు గాంచి, దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండారాతో పూజించబడుతున్నాడని అన్నారు. బాల్యం నుండే సేవా భావము కలిగి, శాకాహారిగా, బ్రహ్మచారిగా, సంఘసంస్కర్తగా, బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచారని, బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా పేరు పొందాడని తెలిపారు. సేవాలాల్ దేవాలయానికి మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని, ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 30వేల నిధులు వెచ్చించినదని, గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చేను ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## పాపటపల్లి రైల్వే స్టేషన్లో 60 ఏండ్ల చెట్టుని అక్రమంగా నరికి అమ్ముకున్న వారిపై చర్యలు చేపట్టాలి.



**ఖమ్మం, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాపటపల్లి గ్రామానికి చెందిన కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొదుమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సొంత గ్రామం పాపటపల్లి అయిన్నప్పటికీ హైదరాబాద్ లో జీవిస్తున్నానన్నారు. పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల మా భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేశారని ఆరోపించారు. అధికారులు ఫెన్సింగ్ ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్ లో 60 ఏండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికి మా చేను ఫెన్సింగ్ ను ధ్వసం చేసి తద్వారా రవాణా చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణచేసి న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

# బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాట్లు లో బిజెపి దిగజారుదు వైఖరి మానుకోవాలి



**నరసింహుల పేట, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** తెలంగాణ ఆంధ్ర విభజన చట్టంలో చేసిన చట్టాన్ని తుంగలో తొక్కి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేమని బిజెపి కేంద్రమంత్రి అనడం బిజెపి దిగజారుడు తనానికి నిదర్శనం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు సోమవారంమండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం ఉమ్మడి నరసింహుల పేట మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు కొమ్మినేని రామేశ్వరం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ బయ్యారంలో నాణ్యమైన ఇనుము కుంటి సాకులు చెప్పడం తెలంగాణకు అన్యాయం చేయడమేనని గతంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి వీరేంద్ర సింగ్ తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు తెలంగాణలో అపారమైన ఖనిజ సంపద ఉందని దీన్ని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు మంత్రులు ఇప్పుడు పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు ఖమ్మం గార్ల నేలకొండపల్లి కరీంనగర్ ప్రాంతాలలో 1,41 672 వేల ఎకరాల్లో విస్తారమైన కన్య సంపద ఉందని నిపుణులు తేల్చారు భయ్యారానికి 180 కిలోమీటర్ల దూరంలో చతిస్గడ్ బైలాజిల్లా లో విస్తారమైన ఖనిజ సంపద ఉంది ఇప్పటికైనా కుంటి సాకులు ఆపి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే 30 వేల మందికి ఉద్యోగాలు పరోక్షంగా మరో లక్ష మందికి ఉపాధి దొరుకుతుందని జిల్లాలో నిరుద్యోగాన్ని తగ్గించవచ్చు అన్నారు పార్లమెంట్లో చేసిన చట్టాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదని ఉక్కు ఫ్యాక్టరీ కోసం జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు బండి శ్రీనివాస్ పయ్యావుల మల్లయ్య బానోతు సర్వం కొమ్మినేని వెంకట్రాం నరసయ్య మందుల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**సంగెం, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** సంగెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి కేసీఆర్ కు సంగెం మండల ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య, జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** సోమవారం ఎర్రవల్లిలో వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మెదక్ తాజా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు.

# గంగవ్వ కుటుంబానికి 50 కి.లో సన్న బియ్యం అందించిన కంటారెడ్డీ తిరుపతి రెడ్డి

**నిజాంపేట, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** మండల పరిధిలోని శౌకత్ పల్లి గ్రామానికి చెందిన దేశెట్టి గంగవ్వ(80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంతారెడ్డి తిరుపతిరెడ్డి, సోమవారం మృతురాలి దశదినకర్మకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజు, దేశెట్టి ఆశయ్య,దేశెట్టి మల్లేశం, సంపంగి కనకరాజు ఓల్లపు లింగం,మామిడి మల్లేశం, దేశెట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ నిధులు చెల్లించకపోతే విధులు నిర్వహించలేము

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు గుగులోత్ యాకుబ్



**పర్వతగిరి, 17 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్):** వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రస్తుతము రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య గ్రామపంచాయతీలలో నిధులు లేమితో,పెండింగ్ చెక్కుల చెల్లింపులు ఫిబ్రవరి/2024 నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి నిధుల విడుదల కావడం లేదు కావున గ్రామ పంచాయతీ ల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శుల పై పడింది గత సంవత్సరకాలం నుండి ట్రాక్టర్ నిర్వహణ కి డీజిల్, ట్రాక్టర్ రిపేర్, త్రాగునిటీ పైపుల లీకేజిల మారమ్మత్తు, గేట్ వాల్, హ్యాండ్ పంపు మరియు మోటర్ ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ భారంగా మారింది అట్టి నిధులు ఫిబ్రవరి 28 లోపు పెండింగ్ చెక్కులు చెల్లింపులు, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే మార్చి 1 తేది నుండి గ్రామపంచాయతీల నిర్వహణ చేయలేమని తెలియజేస్తూ పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపీవో పాక శ్రీనివాసులు లకు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గుగులోత్ యాకుబ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ అసోసియేట్ అధ్యక్షులు కల్లెపు సదానందం, తెలంగాణ నాన్ –గెజిటెట్ ఆఫీర్స్ జాయింట్ సెక్రటరీ రఘు, ఈసీ మెంబెర్ అశోక్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా జాయింట్ సెక్రటరీ సుమన్, ఆర్గనైసింగ్ సెక్రటరీ కిరణ్ ,విజయ్ పర్వతగిరి మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతు బంధువు కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు: పట్లోరి రాజు





శంకరంపేట్, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్బంగా చిన్న శంకరంపేట మండలంలోని రుద్రారం గ్రామంలో గల సంగమేశ్వర స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, మండల ముఖ్య నాయకులు అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూల మొక్కలు నాటారు. చిన్న శంకరంపేట్ లో నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మన్, పడాల రమాదేవి శ్రీనివాస్, శ్రీలత స్వామి, గుగులోత్ సుధాకర్ నాయక్, బందేల జ్యోతి ప్రభాకర్, దయానంద్ యాదవ్, రమేష్ నాయక్, మండల ముఖ్య నాయకులు భాగా రెడ్డి, సూరారం లక్ష్మన్, ఏమ చంద్రం, బందేల సుధాకర్, తాళ్ళ రాజా గౌడ్, జడ్పీ సత్యం, నునవత్ లాలు, ప్రసాద్, మొక్కిరే బలమల్లు, లస్సీ, పోతరాజు రాజు, నరేష్, గంగమ్మ, బాబు BRS మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశుపతినాథ్ స్వామి ఆలయంలో అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో నవమ వార్షికోత్సవము



ఎల్కతుర్తి, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): సోమవారం రోజునఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో పశు పతినాథ్ స్వామి దేవాలయంలో నవమ వార్షికోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో హట్టహాసంగా పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమంలో భాగంగా అఖండ దీపారాధన ధ్వజారోహణం పుణ్యాహవాచనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రీ విఘ్నేశ్వర స్వామికి పంచామృత అభిషేకం శ్రీ గౌరీదేవి అమ్మవారికి అభిషేకము కుంకుమ పూజా నందీశ్వరునికి అభిషేక పూజా శ్రీ పశు పతినాథ్ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకము సహస్ర బిల్వార్చన పూజా కార్యక్రమాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకునీ తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు గ్రామంలో ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనారుషి, రామారావ్, చెట్ల చంద్రమౌళి, అనంతరాములు, హరికృష్ణ, సుదర్శన్, నవీన్, శ్రీనివాస్, తరుణ్, రఘుపతి, ఠాగూర్, తిరుపతి, శ్రీనివాస్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఏ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

## మాజీ ఎంఎల్ఏ పద్మ దేవేందర్ రెడ్డి




మెదక్ ఫిబ్రవరి 17 (క్రాంతిన్యూస్ ): బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు మెదక్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. 71 వ జన్మదిన పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కేసీఆర్ మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు... అధికారం కోల్పోయిన కేసీఆర్ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయతమవుతున్నారని పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు.. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి కృష్ణారెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, విశ్వం, పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం చంద్రకళ, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు చింతల. నర్సింలు, మోచి. కిషన్,సాదిక్, సాయిలు, శ్రీకాంత్, కండెల. సాయిలు, నగేష్, కిషన్, గట్టేష్, పాపయ్య, కిషన్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, ఫాజిల్, ఇస్మాయిల్,సాప. సాయిలు, మేకల సాయిలు, సాప.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్,శ్రీనివాస్, యాదగిరి, నారాయణ, సురేష్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్, అమీర్ చాంద్ పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు




హనుమకొండ, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ శుభసందర్భంగాకేకు కట్ చేసినారు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్ పోరం అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, సాయిపేట మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ యాదవ్, ఎం డి లాల్ జుబేదా, బేరే హరీష్, చాడ కుమార్, శీను, బొడ్డు శోభ, మామిడి రాజు, తొట్టే చేరాలు తదితర మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలన దిశగా మెదక్ నియోజక వర్గాన్ని ముందుంచుతా

## మైనంపల్లి రోహిత్



మెదక్, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్): కమీషన్ ల కక్కుర్తితో విద్యార్థులను ముంచే ప్రయత్నం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం. 2022–2023 సంవత్సర విద్యార్థులకు స్కాలర్ షిప్ ల మంజూరు. ఉపముఖ్యమంత్రి తో పెండింగ్ లో ఉన్న 1 కోటి 70 లక్షల రూపాయల విడుదల. మెదక్ జిల్లాలో 3 లక్షల 4 వేల మంది విద్యార్థులకు మోక్షం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అవినీతి రహిత పాలన దిశగా మెదక్ నియోజక వర్గాన్ని ముందువరుసలో ఉంచుతానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో దాదాపు 80 కళాశాల్లో 3 లక్షల 4 వేల మంది ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు 2022–2023 సంవత్సరం గాను విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్ విషయమై ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ లకు కక్కుర్తి పడి పేద విద్యార్థులు చదువుకునేందుకు భయాందోళనమైన పరిస్థితిని కల్పించిన విషయం ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మెదక్ జిల్లాలోని పూర్తి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదే విధంగా మొత్తం మెదక్ జిల్లాలో బిసి, ఎస్సి కోటా క్రింద 3 లక్షల 4 వేల మంది విద్యార్థులకు 1 కోటి 70 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ అయినట్లు ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

**జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి.**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్.**

**ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు**






ఖమ్మం, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజు రోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణరావు, ప్రసాద్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే జానీపాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, వాయిస్ ఆఫ్ వర్డ్స్ బ్యూరో అర్వపల్లి నగేష్, మెట్రో బ్యూరో వెంకటేశ్వర్ రెడ్డి, టీజీ 24 స్టాఫర్ శ్రీధర్, కరుణాకర్ మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ పూర్తి అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ లో మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని,పదార్దాల బ్రాండింగ్ పెంచేందుకు ప్రయత్నించాలని అన్నారు.మహిళా మార్ట్ కు అవసరమైన నిధులను డి.ఆర్.డి.ఓ. ద్వారా రెండు రోజులలో అందించడం జరుగుతుందని, పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్, బ్రిక్ వర్క్, వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసే విధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీ.ఆర్ఇ.ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య క్రాంతి

epaper.krtvnews.com

## ఈ నూనె రాస్తే కీళ్ల నొప్పులు తగ్గిపోయే ఛాన్స్!



హెల్త్ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఆవ నూనెను వంటలోకి కాకుండా బియ్యం, పప్పులు నిల్వ ఉంచడానికి, కీటకాలు చేరకుండా ఉండేదుకు వాడుతుంటారు. అయితే, ఇది కేవలం రుచిని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఒమెగా 6, ఒమెగా 3, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, మినరల్స్, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయని వివరిస్తున్నారు. **Asian Journal of Dairy and Food Research** లో ప్రచురితమైన "**Medicinal Qualities of Mustard Oil and Its Role in Human Health against Chronic Diseases: A Review**" అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది.

మెడ, కండరాల నొప్పులు: ముఖ్యంగా డెస్క్ ఉద్యోగాలు చేస్తున్నవారికి గంటల కొద్దీ కూర్చొనే పని చేస్తుంటారు. ఫలితంగా మెడ, కండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతుంటారు. అలాంటి వాళ్లు నొప్పి ఉన్నచోట ఆవనూనె రాసి, వృత్తాకారంలో మసాజ్ చేస్తే ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

చర్మ సమస్యలు: ఇంకా ఆవనూనెలో ఉండే ఎ, ఈ, కె విటమిన్లు చర్మ సమస్యలకూ చెక్ పెడతాయని వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా చర్మం పొడిబారడం, పొలుసులు రావడం వంటి సమస్యలు ఉన్నవారికి బాగా పనిచేస్తుందని అంటున్నారు. స్నానం చేసిన తర్వాత దీన్ని రాసుకుంటే సహజ నూనెలు కోల్పోకుండా కాపాడుతుందని వివరిస్తున్నారు.

ఒత్తిడి, ఆందోళన: ఆవ నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన దూరమవుతాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా మంచి నిద్ర పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

జలుబు, దగ్గు సమస్యలకు చెక్: ఆవనూనెతో జలుబు, దగ్గు, ముక్కు దిబ్బడ, వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం రెండు చుక్కల ఆవనూనెను వేడినీటిలో వేసి ఆవిరి పట్టాలని సూచిస్తున్నారు. ఇంకా కఫం ఉన్నప్పుడు రెండు వెల్లుల్లి రెబ్బలు ఆవనూనెలో వేసి మరిగించి ఆ నూనెను రాత్రి సమయంలో ఛాతి భాగంలో రాసి మర్దనా చేస్తే సరిపోతుందని అంటున్నారు.

గుండెకు మంచిది: ఆవ నూనెలో ఉండే ఒమేగా 3, 6, ఫ్యాటీ యాసిడ్‌లు చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా చేస్తాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల వంటల్లో లేదా సలాడ్‌లో తీసుకోవడం వల్ల గుండె సమస్యలు దాదాపు 50 శాతం నియంత్రణలో ఉంటాయని వివరిస్తున్నారు. 2004లో **Journal of Nutrition**లో ప్రచురితమైన "**Mustard oil reduces cholesterol and prevents atherosclerosis in rabbits**" అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది.

దంతాల ఆరోగ్యానికి: దంత సమస్యలను దూరం చేయడంలోనూ ఆవనూనె బాగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. చిగుళ్ల నొప్పి నివారణకు అర టీ స్పూన్ ఉప్పు, రెండు చుక్కల ఆవనూనె, చిటికెడు పసుపు కలిపి దంతాలను శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. ఇలా వారానికి కనీసం రెండు సార్లు చేస్తే చక్కని ఫలితం ఉంటుందని వెల్లడిస్తున్నారు.

కీళ్ల నొప్పులు: కండరాల నొప్పి, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడానికి ఆవనూనె దోహదం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ఒమేగా 3, ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి.. వాపు, నొప్పిని తగ్గిస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా ఆవనూనెను గోరువెచ్చగా వేడి చేసి నొప్పి ఉన్న చోట క్రమం తప్పకుండా మర్దనా చేస్తే ఉపశమనం ఉంటుందని అంటున్నారు.

స్ట్రెచ్ మార్క్‌లు: ముఖ్యంగా ప్రసవానంతరం ఏర్పడే స్ట్రెచ్ మార్క్‌లు పోగొట్టడంలో ఆవ నూనె బాగా పనిచేస్తుందని చెబుతున్నారు. ఇందుకోసం స్పూన్ ఆవనూనెలో రెండు చుక్కల ఆలివ్ నూనె కలిపి.. రాత్రి నిద్రపోయే ముందు రాయాలని అంటున్నారు. ఇలా రోజూ చేస్తే చక్కని ఫలితం ఉంటుందని వివరిస్తున్నారు.

## మధుమేహం వ్యాధికి మెంతులు అద్భుతమైన ప్రయోజనాలు

హెల్త్ న్యూస్, 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): మెంతులు ఎల్లప్పుడూ ఔషధ గుణాలు అధికంగా ఉన్న భారతీయ సుగంధ ద్రవ్యాలు, మూలికలలో ఒకటిగా పరిగణించబడుతున్నాయి. మెంతులు ఫైబర్, యాంటీ డయాబెటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి.ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ ప్రభావం పెరుగుతుంది, ఇది చక్కెర స్థాయిని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలు ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.చక్కెర మాత్రమే కాదు, మెంతులు



కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.ప్రతి ఉదయం 1-2 టీస్పూన్ల నానబెట్టిన మెంతి గింజలను తీసుకోవడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.మెంతి గింజలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా కనిపిస్తాయి, ఇవి డయాబెటిస్ కారణంగా శరీరంలో మంటను తగ్గిస్తాయి.ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయి.

## కాళ్లు చేతులకు తిమ్మిర్లా?..
## అయితే మీకు అదే సమస్య..!

హెల్త్ న్యూస్,17 ఫిబ్రవరి 17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):విటమిన్ బి12 మన శరీరంలో సాధారణంగానే వృద్ధి చెందుతుంది. ఇందులో లోపం తలెత్తినప్పుడు.. శరీర అవయవాలకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దాంతో.. శరీరం క్రమంగా బలహీనపడుతుంది. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు వస్తాయి. కొందరిలో రుచి, వాసనతోపాటు జ్ఞాపకశక్తి, ఆలోచనా శక్తి కూడా తగ్గిపోతుంది. ఇక మహిళల్లో రక్తహీనత సమస్య ఏర్పడుతుంది.




ఇవి తింటే చాలు..

విటమిన్ బి12 లోపాన్ని.. ఎలాంటి మందుల అవసరం లేకుండానే అధిగమించవచ్చు. మాంసాహారం, సీఫుడ్, గుడ్డులో విటమిన్ బి12 ఎక్కువగా లభిస్తుంది. రోజూవారి ఆహారంలో వీటిని భాగం చేసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ బి12ను అందించవచ్చు. శాకాహారులైతే.. ఆకుకూరలు, పుట్టగొడుగులు తీసుకోవాలి. పాలు, పెరుగు, జున్ను, పులిసిన మజ్జిగలోనూ బి12 పుష్కలంగా ఉంటుంది. బాదం, పిస్తాలాంటి డ్రై ఫ్రూట్స్ తీసుకున్నా.. సమస్య దూరమవుతుంది. అన్నిటికీమించి.. మంచినీటిలోనూ బి12 లభిస్తుంది. తగిన మోతాదులో నీటిని తాగడం వల్ల పై సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి.

కొందరిలో చీటికీమాటికీ కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు వస్తుంటాయి. తల తిరగడం, తూలడం వంటి సమస్యలూ కనిపిస్తుంటాయి. దీనికి ప్రధాన కారణం.. మెదడుకు రక్త సరఫరా సక్రమంగా జరగకపోవడమే! ముఖ్యంగా విటమిన్ బి12 లోపిస్తే.. తిమ్మిర్లు అధికంగా ఇబ్బంది పెడుతుంటాయి. ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా.. ఈ సమస్యను అధిగమించ వచ్చని ఆహార నిపుణులు చెబుతున్నారు.

## నీళ్లు తాగకపోతే
## శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా



హెల్త్ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): మనలో చాలా మంది పనిలో పడి సమయానికి నీళ్లు తాగడం మరిచిపోతుంటారు. ముఖ్యంగా కొంతమందికి ఈ చలికి నీళ్లు కూడా తాగబుద్ధి కాదు. కానీ, శరీరం తన విధుల్ని తాను సక్రమంగా నిర్వర్తించడాలంటే మాత్రం తగినన్ని నీళ్లు తాగాల్సిందేనని వైద్యులు చెబుతున్నారు. శరీరంలో సరైన మోతాదులో నీళ్లు లేకపోతే అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి? నీరు లేకపోతే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం ఉదయం లేచిన దగ్గర నుంచి ఆఫీసుకి వెళ్లేవరకూ పరుగులు తీస్తూ... గుక్కెడు మంచినీళ్లు తాగడం మర్చిపోతుంటాం. అయితే, ఇలా చేయడం వల్ల అలసటకు దారితీస్తుందని మీకు తెలుసా? అంతేకాకుండా, శరీరంలో నీరు లేక తేమ తగ్గి.. అలసట, తలనొప్పి, ఇంకా శక్తిని కోల్పోవాల్సి వస్తుందని నిపుణులు అంటున్నారు. అందుకే, లేచిన వెంటనే ఓ అరగ్లాసైనా మంచినీళ్లు తాగాలని సూచిస్తున్నారు. నేషనల్? ఇన్?స్టిట్యూట్? ఆఫ్? హెల్త్? ప్రకారం.. తలనొప్పి తగ్గేందుకు నీరు తాగడం మంచిదని సూచించారు.

మనం సాధారణంగా ఏ చిన్న శ్రమ చేసినా శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు వెళ్లిపోతుంది. బయటి వాతావరణానికి తగ్గట్లుగా శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేస్తుందని నిపుణులు అంటున్నారు. అంతేనా మూత్రపిండాలు నీటిని ఉపయోగించి శరీంలోని విష వ్యర్థాలను బయటకు పంపిస్తాయని చెబుతున్నారు. అందుకే తప్పకుండా శరీరంలో నీటి మోతాదులు ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

ఇంకా మసాలా దట్టించిన ఆహారం తీసుకున్నా, ఆలస్యంగా తిన్నా కూడా ఒక్కోసారి కడుపు ఉబ్బరంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో గోరువెచ్చగా గ్లాసు నీళ్లు తాగితే సమస్య తీరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, జీర్ణప్రక్రియలో నీళ్లు కీలకపాత్ర పోషిస్తాయని వివరిస్తున్నారు. ఇది ఆహారాన్ని కరిగించడంలో, శరీరానికి అవసరమైన పోషకాలను త్వరితగతిన శోషించుకునేలా చేయడంలో చాలా ముఖ్యమని వెల్లడిస్తున్నారు.

మనలో చాలా మందికి ముఖ్యంగా పెద్ద వాళ్లకు కీళ్లనొప్పులు వేధిస్తుంటాయి. ఇంకా కండరాల బలహీనతతో ఏ పనీ చేయలేకపోతుంటారు. ఇలాంటి సమస్యలకు డీహైడ్రేషన్ కారణ కావొచ్చని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇలాంటి సమయంలో ఓ గ్లాసు నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. నీరు తాగడం వల్ల నొప్పులను తగ్గించడంతో పాటు మెదడు పనితీరుని కూడా మెరుగుపరుస్తుందని వివరిస్తున్నారు.



# క్రీడలు





## ఛాంపియన్స్ ట్రోఫీ 2025: తొలి మ్యాచ్‌లో అర్ష్‌దీపే.



స్పోర్ట్స్ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో భారత తుది జట్టులో ఎవరుంటారనే ఆసక్తి అందరిలోనూ ఉంది. కొన్ని స్థానాల విషయంలో సందిగ్ధత నెలకొంది. ముఖ్యంగా మహ్మద్ షమితో కొత్త బంతిని పంచుకునేదెవరన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. కొన్ని రోజుల ముందు వరకు అర్ష్‌దీపే తుది జట్టులో స్థానానికి ఫేవరెట్ కానీ.. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే టీ20, వన్డే అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బుమ్రా అందుబాటులో లేకపోవడంతో అతను ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఎంపికయ్యాడు. అయితే అనుభవం, బంతిని బాగా స్వింగ్ చేయగల నైపుణ్యం కలిగి ఉండడం, అన్నింటికీ మించి ఎడమచేతి వాటం పేసర్ కావడం అర్ష్‌దీప్ వైపే జట్టు యాజమాన్యం మొగ్గేలా చేస్తోంది. మాజీ ఆటగాడు డబ్ల్యూవీ రామన్ సైతం అర్ష్‌దీప్‌కే ఓటు వేశాడు. "గత కొంతకాలంగా హర్షిత్ ఎంతో మెరుగయ్యాడు. బరువు తగ్గించుకున్నాడు. బంతుల్లో వేగం పెంచుకున్నాడు. కానీ మహ్మద్ షమి భాగస్వామిగా ఒక్కరినే ఎంపిక చేయాలంటే అర్ష్‌దీప్‌కే నా ఓటు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగల సమర్థుడు అర్ష్‌దీప్. అనుభవం, ఎడమచేతి వాటం బౌలర్ కావడం అర్ష్‌దీప్‌కు సానుకూలాంశాలు. దుబాయ్ వికెట్లు స్వింగ్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయి" అని రామన్ తెలిపాడు.

## టార్గెట్ రోహిత్-కోహ్లీ.. కావాలనే ఇరికిస్తున్నారా..



స్పోర్ట్స్ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): అజింక్యా రహానె.. ఒకప్పుడు భారత జట్టులో స్టార్‌గా చలామణి అయిన ప్లేయర్. ముఖ్యంగా టెస్టుల్లో ఏళ్ల పాటు బ్యాటింగ్‌కు పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చాడు. ఛతేశ్వర్ పుజారాతో కలసి ఎన్నో క్లిష్టమైన మ్యాచుల్లో టీమిండియాను ఒడ్డున పడేశాడు. అయితే గత రెండేళ్లుగా అతడు జట్టుకు దూరమయ్యాడు. యువ రక్తం రాక కోసం పాతవారిని సాగనంపింది బోర్డు. దీంతో దేశవాళీల్లో, ఐపీఎల్‌లో ఆడుతూ మళ్లీ సెలెక్టర్ల నుంచి పిలుపు కోసం ఎదురు చూస్తున్నాడు రహానె. అలాంటోడు రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేశాడు. ఇంతకీ రహానె ఏం అన్నాడంటే..

ఒక్క మాట కూడా చెప్పలేదు!

వార్తల్లో నిలవాలని తనను కొందరు సూచించారని.. కానీ తాను అది పట్టించుకోలేదన్నాడు రహానె. తనకు పీఆర్ టీమ్ లేదన్నాడు. ఇన్నాళ్లూ క్రికెట్ మాత్రమే తన పీఆర్ అన్నాడు. కానీ ఇప్పుడు తన ఆలోచనా దృక్పథం మారుతోందని.. న్యూస్‌లో తరచూ కనిపించడం చాలా ముఖ్యమని గ్రహించానన్నాడు. ఒకవేళ మన ఫేస్ కనిపించకపోతే పనైపోయిందని భావించే ప్రమాదం ఉందన్నాడు రహానె. డబ్ల్యూటీసీ ఫైనల్-2023 తర్వాత తనను టీమ్‌లో నుంచి తీసేసిన విధానం మీదా అతడు సీరియస్ అయ్యాడు. కనీసం ఒక్క మాట కూడా చెప్పకుండా అలా చేయడం తట్టుకోలేకపోయానని తెలిపాడు. పరుగులు చేసినా డ్రాప్ చేయడం బాధేసిందన్నాడు.

కొట్లాడినా దండగే!

టీమ్‌లో నుంచి ఎందుకు తొలగించారని అడిగే మనస్తత్వం తనది కాదన్నాడు రహానె. అయినా అవతలి వాళ్లు వినడానికి సిద్ధంగా లేనప్పుడు వాళ్లతో ఎలా ఫైట్ చేయగలనని వాపోయాడు. ఈ వ్యాఖ్యలు విన్న నెటిజన్స్.. రోహిత్-కోహ్లీని టార్గెట్ చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ఇద్దరు స్టార్ల పీఆర్ టీమ్స్ హల్‌చల్ చేయడం హాట్ టాపిక్‌గా మారడం తెలిసిందే. ఈ ఇద్దరితో పాటు ఇతర యంగ్ క్రికెటర్లకు కూడా పీఆర్ టీమ్స్ ఉన్నాయి. ఈ తరుణంలో రహానె వీళ్లను లక్ష్యంగా చేసుకొనే పీఆర్ టీమ్స్ కంటే క్రికెటే ముఖ్యమనేలా కామెంట్స్ చేశాడని నెటిజన్స్ అంటున్నారు. తనను టీమ్‌లో నుంచి తీసేయడం, సపోర్ట్‌గా నిలవకపోవడం విషయంలోనూ రోహిత్‌ను టార్గెట్ చేసే తాజా ఇంటర్వ్యూలో అతడు పైవ్యాఖ్యలు చేశాడని చెబుతున్నారు.

## అనిసిమోవా అదరహో

స్పోర్ట్స్ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఎనిమిదేళ్ల క్రితం మహిళల టెన్నిస్‌లో భవిష్యత్ తారగా గుర్తింపు తెచ్చుకున్న అమెరికా ప్లేయర్ అమండా అనిసిమోవా ఎట్టకేలకు తన కెరీర్‌లోనే గొప్ప విజయాన్ని అందుకుంది. గ్రాండ్‌స్లామ్ తర్వాత రెండో అత్యున్నత శ్రేణి అయిన మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) 1000 సిరీస్ టోర్నీలో ఆమె మొదటిసారి విజేతగా అవతరించింది. ఖతర్ ఓపెన్‌లో 23 ఏళ్ల అనిసిమోవా చాంపియన్‌గా నిలిచింది.



దోహాలో జరిగిన సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 41వ ర్యాంకర్ అనిసిమోవా 6-4, 6-3తో 2017 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ ఎలెనా ఒస్టాపెంకో (లాత్వియా)పై గెలిచింది. అనిసిమోవాకు 5,97,000 డాలర్ల (రూ. 5 కోట్ల 17 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 1000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. 2002లో మోనికా సెలెస్ తర్వాత ఖతర్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన రెండో అమెరికా ప్లేయర్‌గా అనిసిమోవా గుర్తింపు పొందింది.

ఈ గెలుపుతో అనిసిమోవా నేడు విడుదలయ్యే డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ 18వ ర్యాంక్‌ను అందుకుంటుంది. ఓవరాల్‌గా అనిసిమోవా కెరీర్‌లో ఇది మూడో సింగిల్స్ టైటిల్. 2019లో బొగోటా ఓపెన్‌లో, 2022లో మెల్‌బోర్న్ ఓపెన్‌లో ఆమె టైటిల్స్ సాధించింది.

## చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా స్టార్ దూరం!?

స్పోర్ట్స్ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ గాయపడ్డాడు. ప్రాక్టీస్ సెషన్‌లో భాగంగా హార్దిక్ పాండ్యా షాట్ కారణంగా అతడి మెకాలి కి గాయమైంది. దీంతో పంత్ నొప్పితో విలవిల్లాడగా ఫిజియో వచ్చి అతడిని పరీక్షించాడు. ఈ నేపథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్‌కు ఈ వికెట్ కీపర్ బ్యాటర్ దూరం కానున్నాడనే వార్తలు ఊపందుకున్నాయి. అయితే, పంత్ పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉన్నట్లు సమాచారం. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన భారత జట్టులో పంత్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. వికెట్ కీపర్ల కోటాలో కేఎల్ రాహుల్‌తో పాటు ఈ లెఫ్టాండర్ బ్యాటర్ కూడా ఉన్నాడు. ఇదిలా ఉంటే.. ఈ మెగా టోర్నీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తుండగా.. టీమిండియా మాత్రం తటస్థ వేదికైన దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడనుంది.



ఎడమ మోకాలికి బలంగా తాకిన బంతి

ఈ నేపథ్యంలో ఇప్పటికే అక్కడికి చేరుకున్న రోహిత్ సేన ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఇందులో భాగంగా.. ఆదివారం తొలి సెషన్ జరుగగా.. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఈ క్రమంలో అతడు బలంగా బాదిన బంతి పంత్ ఎడమ మోకాలికి తగిలింది. దీంతో ఒక్కసారిగా కిందపడిపోయిన ఈ యువ ఆటగాడు నొప్పితో విలవిల్లాడాడు.

ఇంతలో అక్కడికి చేరుకున్న ఫిజియో కమలేశ్ జైన్ పంత్‌ను పరీక్షించాడు. హార్దిక్ పాండ్యా సైతం పంత్ దగ్గరకు వచ్చి అతడి పరిస్థితి ఎలా ఉందో అడిగితెలుసుకున్నాడు. అయితే, కాసేపటి తర్వాత ఈ వికెట్ కీపర్ సాధారణ స్థితికి చేరుకున్నాడు. తొలి దఫాలో బ్యాటింగ్ చేసిన ఆటగాళు నిష్క్రమించిన తర్వాత తాను కూడా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమయ్యాడు. దీనిని బట్టి పంత్ గాయం అంత తీవ్రమైనదని కాదని తేలిపోయింది.

కాగా 27 ఏళ్ల రిషభ్ పంత్ తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ జట్టుకు ఎంపికయ్యాడు. అంతకంటే ముందు ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ జట్టులోనూ అతడికి స్థానం ఉన్నా.. ప్లేయింగ్ ఎలెవన్‌లో మాత్రం చోటు దక్కలేదు. సీనియర్ కేఎల్ రాహుల్‌కు ప్రాధాన్యం ఇచ్చిన నాయకత్వ బృందం.. మూడు వన్డేల్లోనూ అతడినే ఆడించింది.

పంత్ బెంచ్‌కే పరిమితం!

ఫలితంగా చాంపియన్స్ ట్రోఫీ-2025 తుదిజట్టులోనూ పంత్‌కు అవకాశం రాదనే సంకేతాలు ఇచ్చినట్లయింది. అంతేకాదు.. కేఎల్ రాహుల్‌కు వన్డేల్లో ఉన్న రికార్డు దృష్ట్యా అతడినే ఈ ఐసీసీ టోర్నీ ఆసాంతం ఆడించే సూచనలు కనిపిస్తున్నాయి.

దీంతో పంత్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి. కాగా కేఎల్ రాహుల్ చివరగా ఐసీసీస వన్డే వరల్డ్‌కప్-2023లో 500 పరుగులు సాధించాడు. అందుకే ఈ మెగా టోర్నీలోనూ అతడికే వికెట్ కీపర్‌గా మొదటి ప్రాధాన్యం దక్కనుంది.

ఇదిలా ఉంటే.. చాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్-'ఏ' నుంచి భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్-'బి' నుంచి ఆస్ట్రేలియా, అఫ్గనిస్తాన్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. కాగా ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ఈ ఐసీసీ ఈవెంట్ ఆరంభం కానుంది. ఇక టీమిండియా ఫిబ్రవరి 20న దుబాయ్‌లో తమ తొలిమ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

# సినిమా న్యూస్

epaper.krtvnews.com



## భాగ్యశ్రీ బోర్సేకి మరో బంపర్ ఆఫర్..

మూవీ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):'మిస్టర్ బచ్చన్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి తన డ్యాన్స్‌తో ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే . ఆ సినిమా తర్వాత ఈ బ్యూటీ వరుస ఆఫర్లు అందుకుంటూ అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా భాగ్యశ్రీ ఓ బంపర్ ఆఫర్ అందుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమిళ స్టార్ హీరో సూర్య సరసన ఓ సినిమాలో నటించనున్నట్లు కోలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా రానున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా భాగ్యశ్రీని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపారని ఈ ప్రాజెక్ట్‌కు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ఈ ఏడాది మే నెలలో దీని షూటింగ్ ప్రారంభించనున్నారట . సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ సినిమా రానుందని జీవీ ప్రకాశ్ దీనికి సంగీతం అందించనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రానున్నరోజుల్లో భాగ్యశ్రీ బిజీ హీరోయిన్‌గా మారడం ఖాయమంటున్నారు అభిమానులు.

ఇప్పటికే భాగ్యశ్రీ చేతిలో వరుస సినిమాలు ఉన్నాయి. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'కాంత' . ఇందులో దుల్కర్ సరసన భాగ్యశ్రీ కనిపించనున్నారు. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మాతలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. మహేశ్ దర్శకత్వంలో యంగ్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న చిత్రంలోనూ (రాపో 22) భాగ్యశ్రీ నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. వీటితో పాటు విజయ్ దేవరకొండ- గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో రానున్న 'కింగ్‌డమ్'లో ఈమెను ఎంపిక చేసినట్లు సమాచారం.



## ఆలియా భట్ అత్యంత ప్రభావవంతమైన నటిగా గుర్తింపు

మూవీ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియాభట్ మరోసారి ఘనతను సాధించారు. ఇన్‌స్టాలో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన నటీమణుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం విశేషం. దీంతో అలియా సినీరంగంలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఈ స్టార్ హీరోయిన్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. ఇన్‌స్టాలో ఈ బ్యూటీని ఏకంగా 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా అలియా అభిమానులతో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో నిత్యం ఆకట్టుకుంటుంటారు. ఇక అలియా గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' (ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు) జాబితాలో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే.

## తెలుగు సినిమా సెట్‌లో ఎగతాళి.. ఎంతో బాధపడ్డా

మూవీ న్యూస్, 17ఫిబ్రవరి (క్రాంతిన్యూస్): 'కొత్తబంగారు లోకం' సినిమాతో కుర్ర కారును మైమరపించేసి వారి హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారు నటి శ్వేతాబసు ప్రసాద్. కొన్నేళ్లుగా ఆమె టాలీవుడ్‌కు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఓ తెలుగు సినిమా సెట్‌లో తాను అవమానాలు ఎదుర్కొన్నానని అన్నారు. సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో తనని ఎగతాళి చేశారని చెప్పారు. ఆ సమయంలో తాను ఎంతో బాధపడ్డానని చెప్పారు."కెరీర్ విషయంలో నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చేసేవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని అనేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. తెలుగులో డైలాగ్స్ చెప్పలేకపోయేవాడు.



నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదోఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నెట్టుకొచ్చేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై కంట్రోల్ లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు ప్రసాద్ అన్నారు.

## అదీ నాకు దక్కిన అదృష్టం:

మూవీ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):తనకు పట్టిన అదృష్టం గురించి నటి మీనాక్షి చౌదరి చెబుతూ తెగ సంబరపడిపోతోంది. కెరీర్ ప్రారంభంలో చిన్న హీరోల సరసన నటిస్తూ మంచి బ్రేక్ కోసం ఎదురుచూసిన ఈ బ్యూటీ ఆ తర్వాత స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం రావడంతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా తెలుగులో మహేష్ బాబు కథానాయకుడిగా నటించిన గుంటూరు కారం చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. ఆ చిత్రంలో పెద్దగా నటించడానికి అవకాశం లేకపోయినా బాగానే గుర్తింపు పొందింది. కోలీవుడ్‌లోనూ అలాంటి అవకాశంతోనే పాపులర్ అయ్యింది. ఏదేమైనా సింగపూర్ సలూన్ అనే చిన్న చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. ఆ తర్వాత విజయ్ ఆంటోని కథానాయకుడు నటించిన కొలై చిత్రంలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత గోట్ చిత్రంలో దళపతి విజయ్‌కి జంటగా నటించే అవకాశం వరించింది. అదేవిధంగా దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇటీవల ఈమె తెలుగులో వెంకటేష్ సరసన నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించడంతో చాలా ఖుషీలో ఉంది. కాగా నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ గత ఏడాది తనకు చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని చెప్పింది.





## ప్రశాంత్‌నీల్-ఎన్టీఆర్ సినిమా

### జోరుగా చిత్రీకరణ సన్నాహాలు

మూవీ న్యూస్,17 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): కథానాయకుడు ఎన్టీఆర్ .. దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందనుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా వచ్చే వారం నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. అయితే ఈ తొలి షెడ్యూల్‌లో తారక్ లేని సన్నివేశాల్ని చిత్రీకరించనున్నారని.. మార్చి నుంచి ఆయన ఈ చిత్ర సెట్స్‌లోకి అడుగు పెడతారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్డ్ కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో ఓ ప్రత్యేక సెట్‌ను సిద్ధం చేస్తున్నారు. అందులోనే ఈ చిత్ర రెండో షెడ్యూల్ మొదలు కానుంది. ఈ పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ కనిపించనుంది. మలయాళ యువ హీరో టొవినో థామస్ కీలక పాత్రలో సందడి చేయనున్నట్లు తెలిసింది. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది . దీనికి రవి బస్రూర్ సంగీతమందిస్తుండగా.. భువన గౌడ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించనున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com